జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :297 పేజీలు 8 వెల : 5 శనివారం 05 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2లో..

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం

- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- ప్రకాశం జిల్లాల్లో 1290 కోట్లతో ప్రాజెక్ట్
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- ప్రకాశం జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

- ప్రతి పేదవాడికి నివాస స్థలం
- రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు
- జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ
- టెక్నాలజీ ద్వారా రెవిన్యూ శాఖలో మార్పులు
- రెవెన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు
- వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి:వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని

మిగతా 2లో

# పాశమైలారం సందర్శించిన సిఎస్ రామకృష్ణారావు బృందం

- సిగాచి ప్రమాద స్థలిని పరిశీలించిన హైలెవల్ కమిటీ
- ప్రమాద ఘటనలో మరొకరు ఆస్పత్రిలో మృతి



2లో..

# హిమాచల్‌లో వరదబీభత్సం



2లో..

- భారీ వర్షాలకు 63మంది మృతి..
- పలువురు గల్లంతు



2లో..

# ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్



రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి..

2లో..

# రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి

- ఢిల్లీలో ఉండే మోడీ...గల్లీలో ఉండే కేడీ అయినా చర్చకు సిద్ధం
- కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సీఎం రేవంత్

రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి

# నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించండి

అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశం



అమరావతి: 'నైపుణ్యం' పోర్టల్‌ను సెప్టెంబర్‌లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. అని అన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. 90 రోజులపాటు- ఈ కార్యక్రమం చేపడతాం. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించాను. ఇటీ-వల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీ-ఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు- కేటాయించామని లోకేశ్ పేర్కొన్నారు.



2లో..

# తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

- గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం



ఒంగోలు: గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్నీ అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాల్లో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్లు ఇవ్వడం అన్నది రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ.84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ.1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్య్రం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం అని వివరించారు.

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలను కుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే పక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్...ముగ్గురితో యుద్ధం



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేధస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

# పాశమైలారం సందర్శించిన సిఎస్ రామకృష్ణారావు బృందం

సంగారెడ్డి: పాశమైలారంలోని సిగాచి ప్రమాద ఘటనా స్థలిని సీఎస్ రామకృష్ణ రావు నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ పరిశీలించింది. ప్రమాద స్థలిని హైలెవల్ కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీకి చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణ రావు, సభ్యులుగా రెవెన్యూ, ఇండస్ట్రీ చీఫ్ సెక్రటరీలతో పాటు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైర్ డీజీ, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఉన్నారు. ఘటనా స్థలిని పరిశీలించిన తర్వాత బాధిత కుటుంబాలతో కమిటీ మాట్లాడింది. సిగాచి యాజమాన్యంతో కూడా మాట్లాడి వివరాలను సేకరించనుంది. ఇక ప్రమాద స్థలిని గురువారం నిపుణుల కమిటీ పరిశీలించిన విషయం తెలిసిందే. సుమారు మూడు నాలుగు గంటల పాటు నిపుణుల కమిటీ విచారించింది. టెక్నికల్ అంశాలపై నిపుణుల కమిటీ నెలరోజుల్లో ప్రభుత్వానికి (÷ృ÷జీనిణజీనిజీ ఉనీలబి) నివేదిక ఇవ్వనుంది. మరోవైపు ఈ ప్రమాద ఘటనలో మరొకరు మృతి చెందారు. దీంతో సిగాచి ఘటనలో మృతుల సంఖ్య 39కి చేరింది. సిగాచి పరిశ్రమలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భీరామ్ స్వస్థలం మహారాష్ట్ర. పోస్టుమార్టం అనంతరం భీమ్ రావు మృతదేహాన్ని స్వస్థలానికి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాద స్థలిలో ఐదవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఈ దుర్ఘటనలో 38 మంది మృతి చెందారని.. అందులో ఇప్పటి వరకు 31 మృతదేహాలను గుర్తించామని వెల్లడించారు. ఇంకా 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఆస్పత్రి నుంచి ఇప్పటి వరకు 12 మంది డిశ్చార్జ్ అయ్యారని.. ప్రస్తుతం ఆస్పత్రులలో 23 మంది చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అలాగే ఇంకా 9 మంది ఆచూకీ లభించలేదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. వీరి కోసం ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సిగాచి పరిశ్రమ వద్ద బాధితుల ఆందోళన కొనసాగుతోంది. ఐదు రోజులు గడిచినప్పటికీ తమ వారి ఆచూకీ తెలియడం లేదంటూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పాటు ఏపీ రాష్ట్రంలోని శ్రీకాకుళంకు చెందిన ఓ కుటుంబం కూడా నిరీక్షిస్తోంది.

# హిమాచల్‌లో వరదబీభత్సం



సిమ్లా: హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతిన

# రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి



హైదరాబాద్: ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్య క్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలుపాల్గొన్నారు.

# తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం




హైదరాబాద్: నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

# ఖర్గే రాకతో గాంధీభవన్‌లో సందడి

హైదరాబాద్:గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పీఏసీ సమావేశం కొనసాగుతున్న వేళ కార్యకర్తల తాకిడి పెరిగింది. ఏఐసీసీ చీఫ్ కర్గే, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు గాంధీ భవన్‌లో ఉండటంతో వారిని కలిసేందుకు కేడర్ క్యూ కట్టింది. ఈ క్రమంలో కేడర్ లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అడ్డుకున్న వారిలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యక్తిగత సిబ్బంది కూడా ఉన్నారు. దీంతో ఆమె స్వయంగా పోలీసుల వద్దకు వచ్చి సిబ్బందిని లోపలికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసుల తీరుపై రాజ్యసభ సభ్యురాలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకంటే పోలీసుల హడావుడి ఎక్కువైందంటూ రేణుకా చౌదరి మండిపడ్డారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అసహనం వ్యక్తం చేశారు. తమను ఆపుతారా అంటూ పోలీసులపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు పీఏసీ సమావేశంలో పార్టీ నేతలకు ఖర్గే దిశానిర్దేశం చేశారు. సమావేశం మొదలైన వెంటనే పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనలో చనిపోయిన మృతులకు సంతాపం తెలుపుతూ పీఏసీ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆపై ఏజెండా ప్రకారం పీఏసీ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి ఎంత మేరకు తీసుకెళ్లారనే దానిపై చర్చించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీలోకి చేరికలను ప్రోత్సహించాలని మల్లికార్జున ఖర్గే తెలిపారు. రాష్ట్రంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ వంటి కార్యక్రమాలు ఎలా కొనసాగుతున్నాయనే దానిపై రిపోర్టును పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమావేశంలో చదివి వినిపించారు. గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయాలు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగింది. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అంశంపై కూడా పీఏసీలో చర్చ జరిగింది.

# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్



మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చన్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిష్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్ అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పది అంశాలు పరిగణలోకి తీసుకొని జీవోఎం అనేక మీటింగ్‌లు తీసుకున్నామని.. అక్టోబర్ 2 నాటికి ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు లక్షల 63 వేల గ్రీవెన్స్‌లు వస్తే దానిలో 3 లక్షల 90 వేలకు పైగా పరిష్కరించామన్నారు. అభ్యంతరం లేని భూములు విషయంలో జీవో 30 ద్వారా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న అర్జీలకు చాలా వరకూ పరిష్కరించామని వెల్లడించారు.

# ప్రొటెక్షన్ వాచర్ పై ఎలుగుబంటి దాడి..

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా ఒంటిమిట్ట: మండల పరిధిలోని చింతరాజుపల్లి అటవీ ప్రాంతంలో గల దాసర్లదొడ్డి బేస్ క్యాంప్ సమీపంలో గురువారం అటవీ శాఖ ప్రొటెక్షన్ వాచర్ బొడ్డే వెంకటయ్య (48)పై ఎలుగుబంటి దాడి చేసింది. చింతరాజుపల్లి అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగు నాయక్ తెలిపిన వివరాల మేరకు... దాసర్లదొడ్డి వద్ద జరుగుతున్న బేస్ క్యాంపు నిర్వహిస్తున్న ఐదు మంది ప్రొటెక్షన్ వాచర్ల లో ఒకరైన బొడ్డే వెంకటయ్య పై రెండు పిల్లలను ప్రసవించిన ఎలుగుబంటి దాడి చేసింది. ఎలుగుబంటి దాడి చేసిన వెంటనే అక్కడే ఉన్న బీట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం తో కలిసి మిగిలిన ప్రొటెక్షన్ వాచర్లు ముగ్గురు ఎలుగుబంటిని చెదరగొట్టారు. ఈ దాడిలో వెంకటయ్య కుడి మోకాలు తీవ్రంగా గాయపడింది. దీంతో అక్కడే ఉన్న ఎఫ్ బి ఓ సుబ్రమణ్యం ఒంటిమిట్ట అటవీశాఖ కార్యాలయానికి సమాచారం అందించగా, అటవీ శాఖ వాహనంలో వెంకటయ్యను ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం 108 వాహనం సహాయంతో కడప రిమ్స్కు తరలించామన్నారు. ప్రస్తుతం వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

# బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ రితేష్ రెడ్డి

## బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేల్ నియోజకవర్గంనకు సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి,బద్వేల్ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ .చంద్రమోహన్ బద్వేల్ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ లీడర్ రితీష్ రెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశం లో బద్వేల్ నియోజకవర్గ అబివృద్ధి గురించి అలాగే రాబోయే సంవత్సరాలలో బద్వేల్ నియోజక వర్గ అభివృద్ధిని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశంనకు మున్సిపల్ కమిషనర్, బద్వేల్, నియోజక వర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి అధికారులు వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు,పశు సంవర్ధక శాఖ అధికారులు,అటవీశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జలవనరుల శాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పలువురు అధికారులు పాల్గొన్నారు

# మండలంలో పలువురు వీఆర్వోలు బదిలీ

తుగ్గలి:ఉదయం న్యూస్:

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి మండలం నందు విఆర్ఓ లుగా విధులు నిర్వహిస్తున్న పలువురు విఆర్వోలు బదిలీ అయ్యారు.రాంపురం గ్రామాల వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న అనంత స్వరూప్ రామకొండ కు,చెన్నంపల్లి గ్రామ విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి పత్తికొండ మండలంలోని దేవనబండ గ్రామానికి, రాతన విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర మండలంలోని గల రాంపురం గ్రామాలకు, రాంపల్లి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరి కోసిగి మండలంలోని జుమ్మలదిన్నె గ్రామానికి,పగిడిరాయి వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న నయోమి కోసిగి మండలంలోని కోసిగి5 గ్రామాలకు బదిలీ అయ్యారు.

# కక్షలు మానండి ...ఆత్మీయంగా జీవిద్దాం.. మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం...సిఐ మోహన్ పిలుపు



బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

ఆత్మీయంగా జీవిద్దాం మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం అని ఖాజీపేట సి.ఐ మోహన్ పేర్కొన్నారు. ఖాజీపేట మండలంలోని ముత్తులూరు పాడు గ్రామం లో జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ కక్షల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీస్ కళాజాత బృందం హెడ్ కానిస్టేబుల్ నరసరామయ్య బృందం ఆధ్వర్యంలో 'మేలుకొలుపు' నాటక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం వారిచే గ్రామం లోని ప్రజలకు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా మేలుకొలుపు కార్యక్రమంలో నాటక ప్రదర్శనతో వారి జీవితాల్లో మార్పు కోసం అవగాహన కల్పిస్తున్నామన్నారు. కక్షలు మానాలని, కత్తులు వీడాలని సి.ఐ సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉండాలని సూచించారు. పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా %ఉ% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను సి.ఐ మోహన్ తెలియజేశారు. కళాజాత బృందం ప్రదర్శించిన నాటకం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సభ పేరును సామాజిక అన్యాయ సమర భేరీ గా మార్చుకోండి.?

వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఏం ఉద్ధరించారని సభబ్ పెడుతున్నారు
50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీకైనా ప్రధాని పదవిచ్చారా?అర్ధశతాబ్ద కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీని సీఎం చేశారా
దళిత, బడుగు, బలహీనవర్గాలకు మేలు కలిగే 6 గ్యారంటీలను కూడా అమలు చేయలేక పోయారే,జనాభాలో సగమున్న బీసీలకు కేబినెట్ లో ఎన్ని మంత్రి పదవులిచ్చారు,
పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవిస్తే బీసీల గొంతు విన్పిస్తున్నారు.మరింత బీసీలకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదు
ఏ ముఖం పెట్టుకుని సమర భేరీ నిర్వహిస్తున్నారు?ప్రజలకు ఏఐసీసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమాధానం చెప్పాలి.
అడిగిన దానికంటే అదనంగా యూరియా ఇచ్చినా కేంద్రాన్ని బదనాం చేస్తారా,లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీవైపు చూస్తుంటే ఓర్వలేకే యూరియా కొరత పేరుతో డ్రామాలు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పు దోవ పట్టిస్తున్నారు
అదనపు యూరియా ఇచ్చే విషయాన్ని కేంద్రం సానుకూలంగా పరిశీలిస్తోందిఇకనైనా వాస్తవాలు ప్రజల ముందుంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:వేములవాడ నియోజకవర్గం మరిమడ్ల ఏకలవ్య స్కూల్ లో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్లు, డిజిటిల్ బోర్డులను కూడా ఏర్పాటు చేయిస్తానని కేంద్ర మంత్రి హామీ
కాంగ్రెస్ ఏం ఉద్ధరించిందని సామాజిక న్యాయ సమర భేరీ, సభను నిర్వహిస్తున్నారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని అర్ధశతాబ్దానికిపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లలో ఒక్కసారైనా బీసీని ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రిని చేయలేదు? దళిత, బడుగు, బలహీనవర్గాలు అత్యధిక లబ్ది పొందే అవకాశమున్న 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. మరి ఏ ముఖం పెట్టుకుని సభను నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రజలకు సమాధానం చెప్పాలి. లేకుంటే ఆ సభకు సామాజిక అన్యాయ సమర భేరీ,అని పేరు మార్చుకోవాలి అని పేర్కొన్నారు.
వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశాం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి విద్యార్థులు వినూత్న రీతిలో ఘన స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలతో ఆకట్టుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులు, జిల్లా బీజేపీ నేతలతో కలిసి పాఠశాలను సందర్శించిన బండి సంజయ్ అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల సమస్యలపై అధ్యాపకులు, విద్యార్థులతో ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల విజప్తి మేరకు ల్యాబ్, ఇతర సౌకర్యాలను కల్పిస్తానని, దీంతోపాటు ఎంపీ నిధులతో సోలార్ ప్లాంట్, డిజిటల్ బోర్డును కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..
దేశవ్యాప్తంగా 20 వేలకుపైగా గిరిజన జనాభా ఉన్న మండలాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నారు. 728 స్కూల్స్ లక్ష్యం కాగా, దాదాపు 500 స్కూల్స్ ప్రారంభమైనయ్. 1.5 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.
సమాజంలో పూర్తిగా వెనుకబడ్డ ఆదివాసీ, గిరిజనులకు నవోదయ స్థాయిలో విద్యను అందించడం ద్వారా సమాజంలోని అసమానతలను తొలగించి విద్యలో సమానత్వం సాధించాలన్నదే ఈ ఏకలవ్య స్కూల్స్ వ్యవస్థ ప్రధాన లక్ష్యం. చదువే కాకుండా క్రీడా, కళా, సాంస్కృతిక రంగాల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఈ స్కూల్స్ ద్వారా సిద్ధం చేస్తున్నాం.

# రాయచోటి పట్టణంలో నిర్వహించిన ఉగ్రవాదుల ఇంటి సోదాలపై వివరాలు..

## మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

బద్వేలు ఉదయం ప్రతినిధి

2025 జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులపై జారీ చేసిన అరెస్ట్ వారెంట్లను అమలు చేశారు. ఈ నిందితులు 1999 నుండి పరారీలో ఉండగా, వారు గత 20 సం. గా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో (అబూ బకర్ సిద్ధిక్ %-% అమానుల్లా పేరుతో, మహమ్మద్ అలీ %-% మంసూర్ పేరుతో) నివసిస్తున్నారు.
విశ్వసనీయ సమాచారం అందిన తర్వాత, అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అన్నమయ్య జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి, రాయచోటిలోని కొత్తపల్లి మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను చట్టపరమైన విధానాల ప్రకారం శోధించారు. ఈ గృహశోధనలో భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయి, వీటిని ఉపయోగించి పేలుడు పరికరాలు తయారు చేయవచ్చును.
ఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయి. ఈ శోధనతో దేశ స్థాయిలో ప్రమాదం నివారించబడింది. అబూ బకర్ సిద్ధిక్ ఏ అమానుల్లా మరియు మహమ్మద్ అలీ ఏ మంసూర్ అనే ఉగ్రవాదుల కార్యకలాపాలకు సంబంధించి ఈ సామగ్రిని పోలీస్ బృందం స్వాధీనం చేసుకుంది. వీరు "అల్ ఉమ్మా" అనే తీవ్రవాద సంస్థతో అనుబంధం కలిగినవారిగా గుర్తించబడ్డారు.
స్వాధీనం చేసుకున్న వస్తువులు:
ఫ్యూయల్ ఆయిల్తో కలిపిన అమ్మోనియం నైట్రేట్ %-% ఇంప్రొవైజ్డ్ ఎక్స్ప్లోసివ్
స్లర్రీ ఎక్స్ప్లోసివ్ %-% (నైట్రో గ్లిసరిన్ / అయ్యి ఉండవచ్చు)
తో నిండి ఉండే బాంబు %-% 20 కేజీల లో
మరొక సూటికస్ అయ్యి ఉండవచ్చు
ఒక బాక్స్ %-% ఐ ఈ డి అయ్యి ఉండవచ్చు
పొటాషియం నైట్రేట్
పొటాషియం క్లోరేట్
పొటాషియం పెర్మాంగనేట్
గన్ పౌడర్
డ్యాగర్ (పిచి కత్తి)
కొడవళ్లు, పించిన ఆయుధాలు
టైమర్ల కోసం గడియార యంత్రాలు
పుల్ స్విచ్లు
ప్రెషర్ స్విచ్లు
స్పీడ్ కంట్రోలర్లు
గ్యాస్ ట్యూబ్ అరెస్టర్లు
పేలుళ్ల సమయంలో గాయాలకు ఉపయోగించే బాల్ బెరింగ్స్, నట్-బోల్టు
మానిటరింగ్ కోసం బైనాక్యులర్స్
వాకీ-టాకీలు
రేడియో పరికరాలు
అనేక మొబైల్ ఫోన్లు
అనేక చెక్ పుస్తకాలు, ఆర్థిక లావాదేవీల సమాచారం
డిజిటల్ స్టోరేజ్ పరికరాలు
ముస్లిం సాహిత్యం
భారతదేశంలోని నగరాల మ్యాపులు
టైమింగ్ సర్క్యూట్ల మాన్యువల్స్
కోడింగ్ బుక్స్
ఆస్తి ప్రయాణ పత్రాలు
హ్యాకింగ్ సాఫ్ట్వేర్లు
ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు
ఈ ఇంటి శోధన సందర్భంగా, నిందితుల భార్యలు అయిన సైరా భాను (అబూ బకర్ సిద్ధిక్ భార్య) షేక్ షమీం (మహమ్మద్ అలీ భార్యలు) పోలీసులపై ప్రతిఘటన చేయడమే కాకుండా మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. పోలీసుల నిరంతర శ్రమతో ఇంటిని శోధించి పై విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.
ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు చేసాము సైరా భాను మరియు షమీం లను శోధనకు అడ్డుపడినందుకు మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్ కి పంపారు. వీరికి నిందితుల ఉగ్రచర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుంది.
నిందితులపై గతంలో నమోదైన కేసులు:
అబూ బకర్ సిద్ధిక్
నాగూర్ పై కేసుతో కలిపారు
చెన్నై చింతాద్రిపేట
మదురై తిరుమంగళం %-% విస్తృతంగా ఉగ్రవాద, పేలుడు చట్టాలువేలూరు సామూహిక దాడులు, ఉగ్రవాద చట్టాల ప్రకారం కేసులు. మహమ్మద్ అలీ ఏ మంసూర్ :
చెన్నై ఎగ్మోర్ బాంబు అమరిక, పాంప్లెట్లతో కలిసి పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద బాంబు ఉంచడంఈ కేసులు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించే ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించినవిగా నమోదయ్యాయి. ఎగ్మోర్ ఘటన రోజు అనేక ఇతర బాంబులు కూడా వివిధ ప్రాంతాలలో (చెన్నై, త్రిచ్చి, కోయంబత్తూరు) పగులగొట్టబడ్డాయి.
1999లో కోచిన్-కుర్లా ఎక్స్ప్రెస్లో ఈ నిందితులు పేలుడు పదార్థాలను అక్రమంగాతరలిం చబోతుండగా, ఆ ట్రైన్లో అగ్ని ప్రమాదం జరిగింది. అవి కాసర్గోడ్ వద్ద స్వాధీనం చేసుకున్నారు.
ఈ ఇద్దరు నిందితులు గత 20 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో తప్పుడు గుర్తింపులతో నివసిస్తూ, స్థానికంగా వివాహాలు చేసుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు.అన్నమయ్య జిల్లా పోలీసుల చొరవతో ఒక పెద్ద ఉగ్ర కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించారు.ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన బృందం:రాజంపేట, మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారులు.
ఎస్బి సీఐ,
సీఐ రాయచోటి అర్బన్
సీఐ రాయచోటి రూరల్
సీఐ సైబర్ సెల్
ఆర్ఐ సైబర్ సెల్
స్పెషల్ బ్రాంచ్ %ఉ% సీసీఎస్ సిబ్బంది
ఇంకా ఇతర సహచర నిందితుల వివరాలు గుర్తించే పనిలో ఉన్నారు. మరిన్ని వివరాలు తర్వాత అడ్వైజరీలో తెలియజేయబడతాయి

# ఆళ్లగడ్డలోని ఎంపీడీవో ఆఫీస్ నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు పిడీ మరియు మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ఆళ్లగడ్డను అలాగే ఆంధ్రాను ఏ విజన్లో ముందుకు తీసుకువెళ్లాలని అధికారులతో ఇలా చర్చించుకోవడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే ఎప్పుడు రాజకీయాలే కాకుండా ప్రజలకు ఏమి అవసరమని తెలుసుకోవడానికి విజన్ 2047 పెట్టడం అనేది చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు.....ఈ విజన్ పెట్టి వదిలేసేది కాదు దీనికి సపరేట్ ఆఫీస్ పెట్టి ఆరు నెలలకు ఒకసారి సంవత్సరానికి ఒకసారి ఐదు సంవత్సరాలకు ఒకసారి నియోజకవర్గ అభివృద్ధి గురించి అలాగే రాబోయే తరానికి ఫ్యూచర్ ఆళ్లగడ్డ గురించి తెలుసుకోవడానికి బావుంటుంది అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు....2033 నాటికీ ఇన్కమ్ 145000 రూపాయలు ఉంటే 2038 కి 230000 పెరిగేలాగా ఆదాయం ఎలా తీసుకురావాలని అధికారులతో చర్చించడం జరిగింది రైతులకు ఆదాయం ఎలా కొత్త పంటలు ఎలా వేయాలి అని చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు... విజన్ 2047 లో ఎవరైతే అనాధలు చదువుకోడానికి డబ్బు లేని వారు బీదవారు ఉంటే వారిని ఎవరైనా డబ్బులు ఉన్న వారు ప్రభుత్వం తరపున అడాప్ట్ చేసుకొని వారికి సహాయం చేసేలాగా ఈ విజన్ ను ఏర్పాటు చేయడం అనేది చాలా సంతోషం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు....

# బాల్య వివాహాలు ఫోక్స్ చట్టాల పై మహిళలకు అవగాహన రావాలి

ఉదయం న్యూస్ శిరివెళ్ల




సిరివెళ్ల మండలం ఇసుకపల్లి గ్రామంలో శుక వారం పొదుపు మహిళలు, గ్రామస్తులతో పోలీస్ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ..
బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలపై జరిగే నేరాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు డయల్ ?? కు సమాచారం అందజేయాలని సిఐ దస్తగిరి బాబు సూచించారు. సిరివెళ్ల మండలంలో ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిన్న పీరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.




# రాయచోటి లో అరెస్ట్ అయిన టెర్రరిస్టులు వీరే.

1. అమానుల్లా అలియాస్ అబూబకర్ సిద్ధి ఖీ (55). 2.మన్సూర్ అలియాస్ మహమ్మద్ అలీ (45).

# అమెరికా నుండి తిరిగి వచ్చిన వంకదార దంపతులకు ఘన స్వాగతం!

ఉదయం న్యూస్ శిరివెళ్ల



సిరివెళ్ల మండలం, కోటపాడు గ్రామం: అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని, కోటపాడు గ్రామ వాస్తవ్యులు వంకదార శేష పని మరియు లక్ష్మీదేవి గారు శుక్రవారం తమ స్వగ్రామానికి క్షేమంగా చేరుకున్నారు. వారి రాక సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు మరియు గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన దంపతులను ఆత్మీయంగా ఆహ్వానించారు. క్షేమంగా తిరిగి వచ్చినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.వంకదార దంపతులు అమెరికాలో తమ పర్యటన విశేషాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. వారికి అందిన స్వాగతం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలుగుజాతి పౌరుష ప్రతీక, స్వాతంత్ర్య సంగ్రామం విప్లవ జ్యోతి, బ్రిటిష్ మహా సామ్రాజ్యాన్ని

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

గడగడలాడించిన మన్యం వీరుడు, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ అల్లూరి సీతారామరాజు గారి 128వ జయంతిని నేడు పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో రుద్రవరంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం యుపి స్కూల్లో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం కార్యదర్శి మరియు స్కూల్ కరస్పాండెంట్ బి జబ్బార్ గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రుద్రవరం మండలం విద్యాశాఖ అధికారి పి వీర రాఘవయ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి చైతన్య స్కూల్ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల అర్పించి స్కూల్ నుండి విద్యార్థులు జాతీయ పతాకాలు తో అల్లూరి సీతారామరాజు చిత్రపటంతో ర్యాలీగా శివాలయం వీధి మీదుగా అమ్మవారి శాల సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారం భారత్ మాతాకీ జై, వందేమాతరం, విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కి జై జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి అల్లూరు సీతారామరాజుకి ఘనమైన నివాళి అర్పించారు

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన

పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా నివాళు లర్పించారు. కమీషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. రోశయ్య సుదీర్ఘకాలం పాటు ప్రజాసేవలో నిమగ్నమై చేసిన దేశసేవ, పరిపాలనా పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని కొనియాడారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు ఆయన నిలయంగా నిలిచారని, ప్రజల పట్ల ఆయన సేవాతత్వం ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ భీంరావు, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీపీఓ అధికారులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామధ్యక్షుల సమ్మేళనం

ఉదయం న్యూస్ వనపర్తి.

హైదరాబాద్ కు కాంగ్రెస్ పార్టీ గ్రామధ్యక్షుల సమ్మేళనం సభకు విచ్చేసిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ని తాజ్ కృష్ణ హెూటల్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టీ విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు.

## శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1,11,000/-లను సీమ మనీష్ నువాల్, నాగపూర్ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

న్యూఢిల్లీ: సంస్థాగత ఎన్నికల ప్రక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెపి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు
ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యానాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేం దుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు.

# విషం చిమ్ముతున్న దేశద్రోహులు

న్యూఢిల్లీ: ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి. ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా
చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందని తెలుస్తోంది. దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా సిపిఐ మహాసభలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జి ఈశ్వరయ్య

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి




పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలే లక్ష్యంగా జూలై 22 నుండి 24 వరకు బద్వేల్లో జిల్లా మహాసభలు, ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు, సెప్టెంబర్ 21 నుండి 24 వరకు చండీగర్ లో జాతీయ మహాసభలు జరగబోతున్నాయని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వి వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన ఆపార్టీ జిల్లా సమితి సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెలికితీత, పన్నుల తగ్గింపు, జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ, ఏడాదికి 2కోట్ల ఉద్యోగాల కల్పన వంటి వాగ్దానాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యింది. పోరాడి సాధించుకున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చి శ్రమజీవులను దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచింది. వ్యవసాయాన్ని కార్పొరేట్కం పెనీలకు కట్టబెట్టేందుకు యత్నిస్తున్నది. కులగణనపై కుట్రలు చేస్తూ సామాజిక న్యాయానికి సమాధి కడుతున్నది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యంచేసి, ప్రైవేట్ యూనివర్సిటీల పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదళ్ళలో మతవిద్వేషాలను చొప్పిస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుకంపెనీలకు కట్టబెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నది. ఆయుష్మాన్ భారత్కు నిధులు తగ్గించి అందరికీ వైద్యం అందించకుండా యోగా పేరుతో మోసం చేస్తోంది. పౌరసత్వం పేరుతో మైనారిటీలపై, సనాతనం పేరుతో దళితులపై దాడులు, బాలికలపై అత్యాచారాలు, మహిళలపై వేధింపులు పెరిగాయి. ప్రజలు, ప్రజా సమస్యలను పక్కకునెట్టి కులమతాల పేరుతో భావం, భాష, దేవుడు, దేశభక్తి పేరుతో తిండి, బట్టలపై ఆంక్షలు పెట్టి వైషమ్య రాజకీయాలను చేస్తున్నది. రాజ్యాంగంపై రాద్ధాంతం చేస్తూ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలను, ఎలక్షన్ కమీషన్, న్యాయస్థానాలను, మీడియాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ప్రశ్నించే పార్టీల, రాష్ట్రాలపై అక్రమ కేసులు పెట్టి ఫెడరల్ స్ఫూర్తిని మంటగలుపుతోంది. పహల్గాంలో దాడికి పాల్పడిన పరాయిదేశ తీవ్రవాదులను మట్టుబెట్టలేని ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో దేశంలో పుట్టి పెరిగిన మావోయిస్టులను, గిరిజనులను కాల్చిచంపి అటవీ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతోంది. విభజన హామీలు అమలుచేయకుండా ఎగువబద్ర ప్రాజెక్టుకు జాతీయ హెూదా, బ్రిజేష్కుమార్ ట్రిభ్యునల్ తీర్పు యధావిధిగా అమలుచేయాలంటూ కృష్ణా జలాల పున:సమీక్ష పేరుతో రాష్ట్రానికి, కరువుపీడిత రాయలసీమకు తీవ్ర అన్యాయానికి ఒడిగట్టింది. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలహామీ అయిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో మైన్, వైన్, ల్యాండ్, శాండ్ మాఫియా పాలకపార్టీలు ఏవైనా తమ చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిసారించడం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గానికి వేతనాల పెంపు, బకాయిల చెల్లింపు, ఉద్యోగభద్రత, కనీస వేతన చట్టం అమలులో తీవ్రజాప్యం జరుగుతున్నది. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్పై దాటవేత వైఖరి అవలంభిస్తున్నది. అభివృద్ధిని వికేంద్రీకించి అన్నివిధాల దగాపడ్డ, వెనకపడ్డ రాయలసీమలో వ్యవసాయ, పారిశ్రామిక, సాంస్కృతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ను ప్రభుత్వం భేకాతరుచేస్తున్నది. నిత్యం కరువులతో తల్లడిల్లుతున్న సీమగొంతు తడిపేందుకు పెండింగులో ఉన్న గాలేరి-నగరి, హంద్రీ-నీవా, తెలుగుగంగ, రాజోలి, వెలిగొండ, జిల్లాలోని గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాళెం, చిత్రావతి, మైలవరం, బ్రహ్మంసాగర్, ఎస్ఆర్ 1,2, బుగ్గవంక ప్రాజెక్టులు పూర్తిచేసి పంటకాల్వల నిర్మాణం చేపట్టి నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసచర్యలు పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించేందుకు నిధులు, నికరజలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నది.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్. డి. ఓ కార్యాలయం ముందు ధర్నా

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించాలి

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా విడుదల ఎప్పుడు??

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)




పత్తికొండ:-రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇంతవరకు విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చిన సర్టిఫికెట్ లేక ఉద్యోగాలు వదిలేసుకుంటున్న విద్యార్థులురాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల రూపాయలు బకాయిలు విడుదల చేయాలిపీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలిఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాషరాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్పు,వసతి దీవెన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలో ఆర్. డి. ఓ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి, శివ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే విద్యార్థుల కష్టాలు తీరుస్తాము విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం పరిపాలన బాగా జరిగిందని సంబరాలు చేసుకుంటున్నారు తప్ప విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం మొదటిలో విద్యార్థులకు కావాల్సింది 6400 కోట్ల రూపాయలు అయితే 600 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాలలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలకు 2600 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం నాయకులు సంబరాలు జరుపుకున్నారు కానీ నేటికీ 2600 కోట్ల రూపాయల డబ్బులు విద్యార్థుల ఖాతాలలో జమ కాలేదని పేర్కొన్నారు. కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమైన తప్ప విద్యార్థుల ఖాతాలలో డబ్బులు జమ కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్,పీజీ చదువుతున్న విద్యార్థులు తమ కోర్స్ పూర్తిచేసుకుని ఫీజియంబర్స్మెంట్ అందక సర్టిఫికెట్లు కళాశాలలోని ఉండిపోవడం వలన విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినా కూడా వారు ఉద్యోగాలకు వెళ్లలేక వదులుకోవాల్సిన పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిందని తెలిపారు.. కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక కూలీనాలీ పనులు చేసుకోవాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు.. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 77 వల్ల ఉన్నత చదువులు చదవాలనుకుంటున్న విద్యార్థుల ఆశలు ఆవిరవుతున్నాయని పేర్కొన్నారు గతంలో పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం వర్తింపజేసేది కానీ జీవో నెంబర్ 77 తీసుకువచ్చి కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదివే వారికి మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేయడం జరుగుతోంది దానివల్ల చాలామంది ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 4600 కోట్లు విడుదల చేయాలని, పిజి విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు,
లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి, వినోద్, మోహన్, నాయకులు, రంగస్వామి రవి లోకేష్ బూసి హరీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం.
నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమపద్దతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు.
ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూముల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )
ఉదయం ప్రతినిధి**



మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు సుపరిపాలనలో - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇవాళ మున్సిపాలిటీ 12 వ వార్డు నందు వార్డు ఇంచార్జ్ అక్బర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని హామీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ రవీంద్ర గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మున్సిపాలిటీ నందలి ప్రతి టీడీపీ నాయకులు, కార్యకర్తలలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కటారి కృష్ణ, పాల మాబు, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి ఎస్ఐ బాల నరసింహులును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బాల నరసింహులు ను శుక్రవారం రోజున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శాంతి భద్రత పరిరక్షణ కొరకు పోలీసులు కృషి చేయాలని,దీనికి ప్రజాప్రతినిధుల మరియు ప్రజల సహకారం తప్పకుండా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ అందరి సహకారంతో మండల వ్యాప్తంగా శాంతిభద్రతలకు ఎలాంటి విగాథం కలుగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్,మాజీ ఎంపీటీసీ అమీనాబాద్ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ బర్మా వీరేష్,డీలర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# సోదరభావంతో మొహర్రం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**పలు గ్రామాలలో పోలీసు సిబ్బందితో కలిసి అవగాహన కల్పించిన జొన్నగిరి ఎస్సై మల్లికార్జున.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించు మొహర్రం పండుగ వేడుకలను ప్రజలందరూ సోదరభావంతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జొన్నగిరి ఎస్ఐ ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు. శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గల పలు గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కలసి జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అత్యంత వైభవంగా జరిగే మొహర్రం వేడుకలలో ఎటువంటి అల్లర్లకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలియజేశారు. చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి మరియు మొహర్రం ముగింపు కార్యక్రమాలలో ప్రజలందరూ పోలీస్ అధికారులకు సహకరించి శాంతియుతంగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. శాంతి భద్రతలకు వివాదం కలిగించి పండుగ వాతావరణంలో అల్లర్లు సృష్టిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాలలో ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నట్లు జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుధ్యం.



**ఉదయం న్యూస్ వనపర్తి.**

కూరగాయల మార్కెట్ వినియోగంలోకి తేవాలని వాకిటి.శ్రీధర్ డిమాండ్. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు 17వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులతో మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రత్యేక పరిపాలనలో పారిశుధ్యం పడకేసింది అని విమర్శించారు. కందకం గతములో మురికితో దుర్గంధం వెదజల్లేది అని కందకం పరిశుభ్రం చేసి కోట్ల రూపాయలతో నిరంజన్ రెడ్డి అధునాతనమైన కూరగాయల మార్కెట్ మరియు మటన్,చికెన్ మార్కెట్లకు సెల్టర్స్ నిర్మించారని నేటి పాలకుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యక్రమాలు జూజరుగుతున్నాయని కాబట్టి ప్రభుత్వం,నాయకులు మేల్కొని మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని అదేవిధంగా 19కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఆసరా పింఛన్లు,గ్యాస్ సబ్సిడీ,మహిళలకు 2500,కె.సి.ఆర్ కిట్టు అందడం లేదని వాపోయారు. అడ్డకూలీలను నాయకులు పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు మహిళలు మాట్లాడుతూ మళ్ళీ కె.సి.ఆర్ పాల న రావాలని కాంగ్రెస్ పార్టీనీ నమ్మి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తరుపున పోరాడేది బి.ఆర్.ఎస్ పార్టీ అని అందుకే రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్స్ స్టార్.రహీమ్,బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్ ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్, రమేష్ నాయక్,జోహెబ్ హుస్సేన్,బీచ్చుపల్లి యాదవ్,నందిమల్ల. రమేష్,డాక్టర్.డ్యానియల్,నీలస్వామి,మురళీ సాగర్,ఏ.కె.పాషా,ఖాదర్,బెంగాలీ.రఘు,గోకం.శివ, అనపటి.రాము,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతృప్తి. ఎమ్మెల్యే బీవి జగనేశ్వర్ రెడ్డి వెల్లడి

**జగన్ పాలనతో నష్టపోయిన ప్రజలు**

**చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం**

**ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించాం**

**రైతులకు నాణ్యమైన యూరియా అందిస్తాం**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి**



**నందవరం( ఉదయం న్యూస్)**

కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలతో రాష్ట్ర ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, భావితరాల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. కస్తూర్బా పాఠశాల నందు కేజీబీవీ జూనియర్ కళాశాల మౌలిక వసతులు కొరకు ప్రభుత్వము మంజూరు చేసిన 255.50 లక్షలతో నిర్మించబోతున్న భూమి పూజ నిర్మాణ పనులకు ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వర్రెడ్డి శంకుస్థాపన చేశారు. శ్రీ శక్తి భవనము ,40 లక్షలతో , మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి భవనం 40 లక్షలతో ప్రారంభించాడు. %ఓ.జూ ప్ర% హైస్కూల్ నందు స్కూల్ పిల్లలకి స్కూల్ డ్రెస్సులు ,బ్యాగులు షో, సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ప్రారంభించాడు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు,పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని,ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా మండలంలో 24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసైటీల ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లయ్య, జడ్పిటిసి వైస్ చైర్మన్ పుష్పావతి, మండల కన్వీనర్ ఖాసీంవల్లి ,మండలం చైర్మన్ గోపాల్, నాగరాజు గౌడ్,ఎంపీడీఓ, ఎమ్మార్వో, అధికారులు ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహా పునః ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోండి

**దేవనకొండలో మోడల్ స్కూల్ ఏర్పాటు పై కూటమి ప్రభుత్వం చొరవ చూపాలి**

**దేవనకొండ పర్యటనకు వచ్చిన కర్నూలు ఎంపీ పంచలింగాల బస్తిపాటి నాగరాజుకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి**

**ఉదయం న్యూస్: దేవనకొండ జూలై 4**



మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునః ప్రారంభించాలని, బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్, అధ్యక్షుడు బి.మధు లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం దేవనకొండకు వచ్చిన కర్నూలు ఎంపీ శ్రీ బస్తిపాటి పంచలింగాల నాగరాజు కు ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... జిల్లా నిత్యం కరువు,కాటకాలకు నిలయంగా మారిందని అన్నారు. కరువు తో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని,వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందని, మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వ్యయప్రాయసాలతో వందలాది మంది విద్యార్థులు విద్యాను అభ్యసిస్తున్నారని, చదువుకునేందుకు పాఠశాలలు ఉన్నా, ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గత 40 సంవత్సరాలుగా డిఎన్ టి వసతి గృహం ఉండేదని,పక్కా గృహం లేదని, ఇతర కారణాలు చూపి,నిర్వహణ లోపంతో మూసివేయడం ఏంటని ? ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం లేకపోవడంతో విద్యార్థులు టీసి లు తీసుకొని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని, దీంతో అడ్మిషన్లు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
అదేవిధంగా మండల కేంద్రంలో బాలికల వసతి
గృహం లేకపోవడంతో కర్నూలు,ఆదోని తదితర ప్రాంతాలకు విద్యాను అభ్యసిస్తున్నారని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నపించిన, వాటిని గాలికొదిలేశారని ఆరోపించారు. దశల వారీ ఉద్యమాల్లో భాగంగా ఎమ్మెల్యే లకు వినతిపత్రాలు అందజేశామని, ప్రజా ప్రతినిధులుగా తక్షణమే స్పందించి,మండల కేంద్రంలో మూసివేసిన బీసీ బాలుర వసతి గృహాన్ని పునః ప్రారంభించి,బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ను ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సురేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులను మరువబోకు

**మహనీయులపాఠాలు,చరిత్రలు విద్యార్థి భవిష్యత్తుకు పునాది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జయంతి భారత స్వాతంత్ర చరిత్రలో మర్చిపోలేని తిరుగుబాటు స్వరంస్వామి వివేకానంద వర్ధంతి యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను, విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి**


**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



జాతీయ ఉద్యమ జ్వాలను రగిలించిన నిప్పుకణం అల్లూరి సీతారామరాజు
మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్న శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అల్లూరి సీతారామరాజు జయంతి మరియు స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ మహనీయుల పాఠాలు, చరిత్రలు విద్యార్థి భవిష్యత్తుకు పునాదులని,
రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భారత విప్లవ వీరుడు స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు , ప్రజల దేవుడు నెత్తురు మండే యువతకు ఆరాధ్యుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఆంధ్రప్రదేశ్‌లోనిఒక తెలుగు కుటుంబంలో అల్లూరి రామరాజుగా జన్మించిన ఆయన, తన యవ్వనంలో ప్రేమించిన అమ్మాయి జ్ఞాపకార్థం “సీత” అనే పేరును తన ముందు ఉంచుకున్నారు. చిన్న వయసులోనే ఆమె అకాల మరణం తనను బాధపెట్టింది. తరువాత ఆయన 18సంవత్సరాలవయసులో సన్యాసం స్వీకరించి 20వశతాబ్దపు వలస భారతదేశంలో అణగారిన గిరిజన ప్రజలకు ఆకర్షణీయమైన నాయకుడిగా ఎదిగారు . 1922 నాటి మన్యం తిరుగుబాటు లేదా రంప తిరుగుబాటు నాయకుడిగా , అల్లూరి సీతారామ రాజు బ్రిటిష్ వలస పాలకులపై తన దళాలను నడిపించాడు,వారిని పూర్వపు మద్రాస్ ప్రెసిడెన్సీలోని తూర్పు కనుమల ప్రాంతం నుండి తరిమికొట్టాలనే లక్ష్యంతో . తిరుగుబాటు సమయంలో ఆయన తన ఆయుధాలు లేని దళాల కోసం తుపాకీలను కొనుగోలుచేయడానికి ఇంపీరియల్ పోలీస్ స్టేషన్లపై అనేక దాడులకు నాయకత్వం వహించారు . ప్రతి దాడి తర్వాత, తాను దోచుకున్న దాని వివరాలను, వీలైతే తనను ఆపమని ధైర్యం చేస్తూ, తాను సంపాదించిన ఆయుధాల వివరాలతో సహా పోలీసులకు తెలియజేస్తూ అతను సంతకం చేసిన ఒక నోట్‌ను స్టేషన్‌లో ఉంచేవాడు బ్రిటిష్ పోరాటంలో వెనుతిరుగని విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. అంతేగాకఆధ్యాత్మిక మేధావి, తత్వవేత్త, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు తన ఉపన్యాసాలతో జగతిని జాగృతం చేసిన మహా మేధావి స్వామి వివేకానంద వర్ధంతిభారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని “జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది అని తెలిపారు.

# స్వర్గీయ కొనజేటి రోశయ్య నేటి సమాజానికి ఆదర్శ ప్రాయుడని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు....

**ఉదయం న్యూస్ వనపర్తి**



( నేడే శుక్రవారం) వనపర్తి జిల్లా టూరిజం. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి ప్రాగణంలో నిర్వహించిన స్వర్గీయ కొనజేటి రోశయ్య 93వ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ కొనజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా. మరియు కర్ణాటక. తమిళనాడు రాష్ట్రాల గవర్నర్ గా బాధ్యతలునిర్వహించారనిఅన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడపడాన్ని తన వంతుసహకారం అందించారని కొనియాడారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా టూరిజం పర్యాటక సాంస్కృతిక అధికారి వనపర్తి జిల్లా డి ఆర్ డి ఏ పి డి. పి. ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి పి. సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కరెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్. మీడియా ఏపీఆర్వో సుభాష్ సాగర్ యూనియన్ బ్యాంక్ అధికారులు తదితరులు ఉన్నారు...

# ఘనంగా రోశయ్య జయంతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దేశ చరిత్రలో ఏడుసార్లు వరుసగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోశయ్య తమిళనాడు గవర్నర్ గా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గొప్ప సేవలు అందించారని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఘనంగా జయంతి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్.



ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.

మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కలంకమైన రాజకీయ జీవితాన్ని గడిపారని కొనియాడారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు కాపాడుకుంటూ ఆయన సేవా తత్వంతో ప్రజలల్లో మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హెూదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, సూపరిండెంట్లు వెంకటేశ్వరరావు, ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, పోలీస్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.

## మానవత్వం చాటుకున్న నారాయణ స్కూల్ అధినేత నారాయణరెడ్డి

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

తాళ్లపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డికి 50 వేలు ఆర్థిక సాయం నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కొట్టే.నారాయణరెడ్డిఅందజేసి తన గొప్ప తనాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే



గురువారం రాత్రి వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని బాసం గంగరాజు మృతి చెందగా బైక్ పై ఉన్న మరో వ్యక్తి శివానందరెడ్డి కి తీవ్ర గాయాలు కావడంతో కడపలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ

విషయం తెలుసుకున్న వేఃపల్లెలో ఉన్న నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి మంచి మనసుతో స్పందించి శివానందరెడ్డి తల్లి రవణమ్మ ను పిలిపించి తన కుమారుని వైద్యం ఖర్చులకు గాను తనవంతుగా 50 వేల రూపాయలు నగదును ఆమెకు అందించారు. అలాగే అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గురు సుబ్బమ్మ 10000 రూ, సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు మరో 30 వేలు జమ చేసి శివానందరెడ్డి తల్లికి సుమారుగా లక్ష రూపాయల వరకు అందజేశారు. గతంలో శివానందరెడ్డి నారాయణ పాఠశాలలో పి ఈ టి మాస్టర్ గా పనిచేశారని ఆయన అందించిన సేవలను గుర్తించి త్వరగా కోలుకోవాలని కరస్పాండెంట్ నారాయణరెడ్డి మరియు కోటిరెడ్డి, అధ్యాపక సిబ్బంది ఆకాంక్షించారు. వేంపల్లి లో ఉన్న నారాయణ పాఠశాల యాజమాన్యంతో పాటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయ స్పందించి ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల పట్టణంలోని పలువురు ప్రజలు మేధావులు వారిని వారి సిబ్బందిని అభినందిస్తున్నారు.

# నేడు మైదుకూరు నియోజకవర్గ వై.యస్.ఆర్.సి.పి విస్తృతస్థాయి సమావేశం

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మైదుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శనివారం ఉదయం 9 గంటలకు మైదుకూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో బాబు షూరిటీ -మోసం గ్యారంటీ మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్ పోస్టర్ను విడుదల చేసే కార్యక్రమం ఉందని ఆయన తెలిపారు. కాబట్టి ఈ సమావేశానికి తప్పనిసరిగా నియోజకవర్గంలోని దువ్వూరు ,చాపాడు ,కాజీపేట, మైదుకూరు ,బ్రహ్మంగారిమఠం మండలాల నుంచి తప్పనిసరిగా సర్పంచులు ,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు మాజీ సభ్యులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు ఇతర నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారుముఖ్యంగా తెలియజేయటం ఏమనగా మైదుకూరు మాజీ శాసనసభ్యులు,వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి రెడ్డి గారి ఆదేశాల మేరకు రేపు శనివారం 05/07/25 వ తేదీన ఉదయం 09:00 గం!! లకు మైదుకూరు లోని వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసులో, మైదుకూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది...ఈ సమావేశం లొ బాబు షురిటీ- మోసం గ్యారంటీ అనే కార్యక్రమం కార్యాచరణ పై సమావేశం అనంతరం బాబు షురిటీ-మోసం గ్యారెంటీ మేనిఫెస్టో %ు=% కోడ్ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం కలదు. ...కావున తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరు అవ్వాలని మనవి చేసుకుంటున్నాము.... కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవ.




# భక్తి పార్వస్యంగా బోనాల పండుగ

**రాయచోటి, జూలై 04: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని సంబేపల్లి మండలంలో ని మోటకట్లలో ని శివ సాయి ఆలయంలో శుక్రవారం బోనాల పండుగ భక్తి పార్వస్యంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోక్షణల మధ్య మేళతాళాల నడుమ అమ్మవారి నామస్మరణ స్మరణలతో బోనాల పండుగ కన్నుల పండుగగా జరిగింది. ఆలయంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి భక్తిపూర్వకంగా మొట్టమొదటి బోనాల పండుగ జరుపుకొన్నారు. మోటకట్లలోని శ్రీ వేంకట శివ సాయి దేవస్థానం ప్రాంగణం భక్త జన సందోహంతో కళకళలాడింది. ఈ ఆలయంలో తొలిసారి బోనాల పండుగ ఎంతో ఘనంగా, శ్రద్ధాభక్తులతో మహిళలు జరుపుకొన్నారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహించగా, అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు సంప్రదాయ బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు కోసం పూజలు చేశారు. పాల పొంగళ్ళు అమ్మవారికి బోనాలుగా సమర్పించారు .అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు



# దొడ్డి కొమరయ్య పోరాట పటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవిందు చారిలి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున కలెక్టరేట్లోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారులు, ప్రజాసంఘాల నాయకులు శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతి ని పూలమాలలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారుల ఆహ్వానం మేరకు బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ శ్రీ దొడ్డి కొమరయ్య పోరాట పట్టిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు అని కొనియాడారు. నిజాం పాలనలో, స్థానిక దొరల పెత్తనం దారుల అఘాయిత్యాలను తిప్పికొడుతూ సంఘాలను ఏర్పాటు చేసి భూమిశిస్తూ, పంటశిస్తూ అంటూ పలు రకాలుగా ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేసేవారని అన్నారు. అలాంటి సందర్భంలో అతి చిన్న వయసులో వారిని ఎదిరించి వాళ్ల తూటాకు బలి అయిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అతని ఆలోచన విధానాన్ని పోరాట పటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం ద్వారా ఏ రంగంలో మనకు రావాల్సిన హక్కులు ఉన్నాయో వాటిపైన పోరాటాలు చేయాల్సిన సందర్భం ఉందని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు. నివాళులు అర్పించిన వారిలో ఎస్సీ వెల్ఫేర్ నాగర్ కర్నూలు జిల్లా అధికారి రామ్ లాల్, బీసీ సంక్షేమ శాఖ ఏబిఎస్ డబ్ల్యు ఓ శ్రీరామ్, సూపరిండెంట్ సురేష్, లక్ష్మీనారాయణ, దశరథం, శివ, ప్రజా సంఘం నాయకులు నాగర్ కర్నూల్ యాదవ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల యాదవ్, మండల్ అధ్యక్షులు తిరుపతయ్య యాదవ్, దాసరి శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరాలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**

శాకంబలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి భక్తులకు దర్శనమిచ్చారు ఆషాడ మాసం సుఖ సందర్భంగా వారాహి నవరాత్రులలో భాగంగా శుక్రవారం బ్రహ్మంగారిమఠంలోని అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వివిధ రకాలైన కూరగాయలతో శాఖాంబరి అలంకారంలో అలంకరించారు ఈ అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణంలోని ఆర్యవైశ్యుల కాకుండా కందిమల్లాయపల్లె కొత్తూరు



వీరనారాయణపురం వీరబ్రహ్మేంద్ర నగర్ ప్రాంతాల నుంచే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తాకాంబ్రాలంకారంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కి కాయ కర్పూరం చెల్లించి ప్రత్యేక పూజలు చేయించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు ఈ కార్యక్రమం అమ్మవారి శాల చైర్మన్ బన్నూరు కృష్ణమూర్తి దంపతులు ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అంతేకాకుండా ఆషాడమాసంలో జరుగుతున్న మొదటి కార్యక్రమం కాబట్టి వాసవి కన్యకా పరమేశ్వరుని శాకాంబరాలంకారంలో అలంకరించి ఉండటంతో అమ్మవారిని

దర్శించినందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం విశేషం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అల్పాహారాలను కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ముచ్చర్ల శేషయ్య సురేష్ బాబు సురేష్ సిద్దయ్య ఇతర ఆర్యవైశ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అల్లూరి స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడుదాం.

**జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్**

**కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**




స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో యువత కడప ఉక్కు కోసం పోరాడదామని DYFI జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.శుక్రవారం నాడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని DYFI ఆధ్వర్యంలో కడప లో స్థానిక నిహార్ స్కిల్ డెవలప్మెంట్ నందు సదస్సు నిర్వహించి నివాళులు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గడగడలాడించిన ధీరుడు అల్లూరి .సీతారామరాజు అన్నారు.స్వతంత్ర్య పోరాటం లో కీలక భూమిక పోషించి దేశం కోసం వీర మరణం పొందిన గొప్ప వీరుడు అల్లూరి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసి స్వేచ్ఛాయువు కోసం పోరాడిన తెలుగు తేజం అల్లూరి అని కొనియాడారు అన్నారు.నేటి యువతకు ఆయన ఆదర్శం అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తితో కడప ఉక్కు కోసం యువత పోరుబాట పట్టాలని పిలుపునిస్తున్నామని అన్నారు.ముఖ్యంగా విభజన హామీలలో కడప ఉక్కు ను కేంద్రం మార్చిందన్నారు.గడిచిన ఇన్ని సంవత్సరాలలో కడప ఉక్కు కు నిధులు కేటాయించకపోవడాన్ని చూస్తే ఈ ప్రాంత ప్రజల పట్ల కేంద్రం వైఖరి అర్థం అవుతున్నది అన్నారు.ఇక్కడి ప్రాంత యువత భవిష్యత్తు కడప ఉక్కు అన్నారు.ఇప్పటికే వలసలు, కరువుతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతానికి ఉక్కు పరిశ్రమ ఎంతో అవసరం అన్నారు.వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు,కరువు నివారణకు ఉక్కు పరిశ్రమ ఏకైక పరిష్కార మార్గం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మహానాడు వేదికగా కడప ఉక్కు ను పది రోజులలో ప్రారంభిస్తామని చెప్పారని అది ఇప్పటికీ నెల అయ్యిందని అన్నారు.అయిన ఉక్కు పై రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ఆహ్వానిస్తున్నామని కానీ ఇది రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిశ్రమ కాదని కేంద్రం ఇచ్చిన హామీ అన్నారు.గడిచిన పది సంవత్సరాల్లో ప్రభుత్వాలు మేము ఏర్పాటు చేస్తామని పోటీ పడి శిలాఫలకాలు వేశారని కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి సర్కార్ కేంద్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో కడప ఉక్కు కు నిధులు రాబట్టడానికి ఇదే సరైన అవకాశం అన్నారు.రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం అమరావతి,పోలవరమే కాదని కడప ఉక్కు పరిశ్రమ కూడా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు.కేంద్రాన్ని నిలదీసి కడప ఉక్కు కు నిధులు రాబట్టి పరిశ్రమ పనులు ప్రారంభానికి చర్యలు చేపట్టాలని లేకుంటే మరోమారు ఈ ప్రాంత ఇరజలను మోసగించడమే అవుతుందని అన్నారు.కడప ఉక్కు సాధన కోసం యువత కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా నినదించి పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాబోవు రోజులలో DYFI కడప ఉక్కు కోసం పోరుబాట పడుతుందని అన్నారు. కార్యక్రమంలో DYFI జిల్లా ఉపాధ్యకులు రెబ్బా.నరసింహులు,నగర కార్యదర్శి విజయ్,యువత పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకి తీసుకెళ్లాలి

**రాయచోటి, జూలై 04: (ఉదయం ప్రతినిధి)**




ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకునిఅవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారని విరుచుకుపడ్డారు.రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టు బడి సాయం ఇంతవరకూ అందలేదన్నారు. బీసీ లకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుం డా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా.. నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. చంద్రబాబు ఎన్నికల హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించి, ఏ విధంగా మోసం చేశారో ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు పిలు పునిచ్చారు.కూటమి మోసాలను వివరిద్దాంఏడాది పాలనలో కూటమి నాయకులను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి శ్రీకారం చుట్టిన బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ 5 వారాల బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజక వర్గ సమావేశ అనంతరం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామగ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాల నను వివరించాలన్నారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి. ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో %ు=% కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ %ు=% కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

అప్పులతో రాష్ట్రం అధోగతి. ఏడాది పాలనలో సంక్షేమ పథకాలను అమలు చేయకుండానే రూ 1.50 లక్షల కోట్లను చంద్రబాబు అప్పులు చేశారన్నారు. గత వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో ఐదేళ్లకు గాను రూ 3లక్షల కోట్లను అప్పులు చేసి ,ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. గుంటూరులో మిర్చి రైతుల సమస్యలపైన,పొదిలో పొగాకు రైతుల సమస్యలపైనప్రభుత్వం పై జగన్ ఒత్తిడి చేశారని, త్వరలో మామిడి రైతుల సమస్యలపై బంగారుపాలెం కు రానున్నారన్నారు.జగన్ ఒత్తిడి చేస్తుంటేనే ప్రభుత్వ పెద్దలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లుచున్నారన్నారు.కూటమి నేతల హామీలకు లేదు ష్యూరిటీ.మోసాలే గ్యారంటీ.ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం..చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించాలి.రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో ఇంటింటా ప్రతిధ్వనించాలి.ప్రభుత్వ మెడలు వంచుదాం.. ఎన్నికల హామీలను అమలు చేయిద్దాం.బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ ని ఇంటింటా ప్రచారం చేయాలి.. ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టోఇంటింటికెల్లి చంద్రబాబు మోసాలను.. హామీలను అమలు చేయనందున జరిగిన నష్టాన్ని.. జగన్ హయాంలో ఏ విధంగా పథకాలు అందాయో పార్టీ శ్రేణులు వివరించాలి..వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..ఘనంగా జరిగిన రాయచోటి నియోజకవర్గ స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై సమీక్ష సమావేశం..వైఎస్ఆర్ సిపి నియోజక వర్గ,మండల నాయకులు, కార్యవర్గ సభ్యులు, అనుబంధాల విభాగాల నాయకులకు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం..వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, నియోజక వర్గంలోని అన్ని మండలాలపార్టీ కన్వీనర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో"పేరిట ఒక వినూత్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారని వైఎస్ఆర్ సిపి నేతలు పేర్కొన్నారు.శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన రాయచోటి లోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై రాయచోటి నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, నియోజక వర్గంలోని అన్ని మండలాలపార్టీ కన్వీనర్లు ,ఎంపిపిలు, జెడ్ పి టి సి లు తదితర ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ వ్యాప్తంగా కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి ఉత్సాహంతో ,క్రమశిక్షణతో నిర్వహించి రాయచోటి నియోజక వర్గాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టి డి పి మోసాలపై స్పష్టత నిస్తూ,జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించాలని నేతలు సూచించారు.

# దూరం తగ్గి దగ్గరైపోతారు..





భార్యభర్తల మధ్య అవగాహన, సాన్నిహిత్యం అనేది చాలా మంచిది. సాన్నిహిత్యం అంటే కేవలం శారీరకంగానే కాదు చాలా విషయంలో కూడా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కపుల్స్ మధ్య శారీరక సాన్నిహిత్యం మాత్రమే ఉంటుందనుకుంటే పొరబాటే. ఇతర కారణాలు కూడా వారిని ఒక్కటిగా చేస్తాయి. వారి మనసులని కలుపుతాయి. అవేంటో.. పూర్తి వివరాలు తెలుసుకోండి. విజ్ఞాన సంబంధమైనవి.. ఇటీవలి కాలంలో యూత్‌లో మేథో సాన్నిహిత్యం పెరుగుతుందని చెప్పొచ్చు. ఈ విధంగా తెలివితేటలతో వ్యవహరించినప్పుడు అవి వేటికి సంబంధించినా ఇద్దరు ఒకరితో మరొకరు డిస్కస్ చేయడంతో వారి మధ్య ఓ అవగాహన కుదిరి దగ్గరవుతారు. నేర్చుకోవడం.. ఆడవారు, మగవారు ఇద్దరూ కూడా కొత్త విషయాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఇది ఇద్దరినీ దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇద్దరికీ కొత్త ప్లేసెస్‌కి వెళ్లడం, కొన్ని డేర్ స్టెప్స్ చేయడానికి కార్యకలాపాలు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఆ ప్రయత్నంలో వారు చాలా క్లోజ్ అవుతారు. ఎంజాయ్ చేయడం.. రిలేషన్ షిప్ విషయంలో వినోదం, సాహసాలు చేయడంలో కూడా దంపతులు ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇలాంటి పనులు చేయడం వల్ల కూడా వారి మధ్య అనుబంధం పెరుగుతుంది. కాబట్టి, ఇద్దరు కలిసి హ్యాపీ టైమ్ ఎంజాయ్ చేయొచ్చు. క్రియేటివిటీ.. క్రియేటివిటీ కూడా మనసులని, మనుషులని దగ్గర చేయడంలో హెల్ప్ చేస్తుంది. అందుకే భార్యాభర్తలు ఇద్దరు కలిసి ఈ పనులు చేయొచ్చు. ఇద్దరు కలిసి పెయింట్స్ వేయడం, బొమ్మలు గీయడం, మ్యూజిక్ ఇలా ఏదైనా ఇష్టమైన హాబీతో ఇద్దరు ఏకమవుతారు. సో.. దగ్గరవ్వాలని భావించే కపుల్స్ వీటిన్నింటిని ఫాలో అయి మీ రిలేషన్‌ని మరింత స్ట్రాంగ్ చేయొచ్చు.

# బరువు తగ్గడంతో పాటు సమస్యలు దూరం..

యాలకులు.. మంది కూరలు, మసాలాల్లో వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. మనం తినే ఫుడ్‌కి మంచి రుచి, వాసన వచ్చేందుకు యాలకులు వాడతాం. ముఖ్యంగా స్వీట్స్ చేసేటప్పుడు వీటిని వాడతారు. ఇవి మాత్రమే కాదు.యాలకుల టీ, గరం మసాలా తయారు చేసినప్పుడు యాలకులు వాడతారు. ఈ యాలకులని ఆహారంలో రుచి పెరగడమే కాకుండా నాణ్యత కూడా పెరుగుతుంది. దీంతో పాటు కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. నిద్ర సమస్యలు.. చాలా కారణాల వల్ల కొంతమందికి నిద్రపట్టదు. నిద్రలేక పోవడం వల్ల ఊబకాయంతో పాటు, ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇలాంటి సమస్యల్ని దూరం చేసేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. అందుకోసం యాలకులు మరిగించిన నీటిని తాగితే నిద్రలేమి సమస్యలు దూరం చేసి ఆందోళనని, టెన్షన్‌ని తగ్గిస్తుంది.



గ్యాస్ సమస్యలు.. కొందరికీ జీర్ణ సమస్యలు వస్తాయి. మీరు గుండెల్లో మంట, గ్యాస్ సమస్యలతో బాధపడుతుంటే యాలకులని తినొచ్చు. దీనికోసం యాలకుల నీరు త్రాగడం, యాలకులని నమిలి ఆ రసాన్ని తినండి. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. బరువు తగ్గడం.. అధిక బరువు తగ్గాలనుకునేవారు మంచి రిజల్ట్స్ కోసం యాలకులని



వాడొచ్చు. వీటిని నీటిలో వేసి మరిగించి తాగొచ్చు. దీని వల్ల అదనపు కొవ్వుని కరిగిస్తుంది. బరువు తగ్గేందుకు ఓ గ్లాసు నీటిలో రెండు యాలకులు వేసి రాత్రంతా నానబెట్టాలి. ఆ తర్వాత మరుసటి రోజు పరగడపున తాగితే బరువు తగ్గడం ఈజీ అవుతుంది. రక్త ప్రసరణ.. కొందరు టీ చేసేటప్పుడు యాలకు వాడతారు. టీ మరిగేటప్పుడు యాలకులు వేయాలి. దీని వల్ల ఈ టీ తాగితే రక్త ప్రసరణ పెరుగుతుంది. మన శరీరంలోకి రక్తం సరిగ్గా ప్రసరణ జరిగితేనే శరీర పనితీరు సక్రమంగా జరుగుతుంది. రక్తం సరిగ్గా ప్రవహిస్తేనే రక్తనాళల్లో అడ్డంకులు లేకుండా ప్రవహిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యల్ని తగ్గిస్తుంది. మూత్ర సమస్యలు.. మూత్ర వసర్జన సరిగ్గా





లేకపోతే అది ఆరోగ్యంపై ఎక్కువగా ఎఫెక్ట్ చూపిస్తుంది. ముఖ్యంగా కిడ్నీల ఆరోగ్యంపై. కొన్నిసార్లు మూత్రాన్ని ఆపుకుంటారు. దీనివల్ల కొన్ని సమస్యలు వస్తాయి. కిడ్నీల్లో రాళ్ళ వంటి సమస్య ఉంటే కూడా మూత్ర విసర్జన సరిగ్గా జరగదు. ఈ సమస్య దూరమవ్వాలంటే యాలకులు తినాలి. దీని వల్ల మూత్రంలో చీము వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# మీ ఆయుష్షును పెంచే.. హిమాలయ ఔషధాలు

హిమాలయాలు.. భూతల స్వర్గం. వెండికొండల్లా కన్పించే హిమాలయాల్ని ఎంతసేపు చూసినా తనివి తీరదు ప్రకృతి ప్రేమికులకు. ఆ కొండల నడుమ కొలువైన మంచులింగాన్ని కళ్లారా చూడాలనో, మానస సరోవరాన్ని సందర్శించాలనో కలలు కంటుంటారు కోట్లమంది. హిమాలయాలు.. ప్రకృతి ధామమే కాదు.. ఔషధ మూలికల ఆలవాలం. శతాబ్దాలుగా, స్థానిక కమ్యూనిటీలు ఈ మూలికలపై ఆధారపడి ఉన్నాయి. ఈ మూలికలు.. అనారోగ్యల చికిత్సకు ఉపయోగపడటమే కాదు.. మన ఆయుష్షును పెంచే శక్తి ఈ మూలికలకు ఉంది. మన ఆరోగ్యాన్ని రక్షించి, దీర్ఘాయువును ప్రసాధించే మూలికలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అశ్వగంధ.. భారతీయ జిన్‌సెంగ్‌గా పిలిచే అశ్వగంధను వేల సంవత్సరాల నుంచీ ఆయుర్వేదంలో వాడుతున్నారు. హార్మోన్ల అసమతౌల్యంతో తలెత్తే మధుమేహ సమస్యల్నీ ఇది నిరోధిస్తుంది. కాబట్టి పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. అశ్వగంధ వల్ల ఆందోళన, ఒత్తిడి వంటివి తగ్గుతాయనీ తద్వారా ఫుడ్ క్రేవింగ్ కూడా తగ్గడంతో బరువు అదుపులో ఉంటుందనీ తాజా పరిశోధనలూ చెబుతున్నాయి. నిద్రలేమినీ కీళ్లనొప్పుల్నీ తగ్గించే గుణం కూడా దీనికి ఉంది. శతావరిని ఆస్పరాగస్ అనీ అంటారు. దీనిలో ఎ, సి, కె, బి6 విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రోమియం అనే ఖనిజం రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది. రుటిన్ అనే పదార్థం పేగులకు మంచి చేస్తుంది. అండాల్లో ఈస్ట్రోజెన్ ఉత్పత్తికి సాయంచేస్తుంది. పురుషుల్లో వీర్యకణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. తల్లి పాలివ్వడంలో ముఖ్యమైన ప్రొలాక్టిన్ ఉత్పత్తిని పెంచడానికి ఇది సహాయపడుతుంది. శతావరి పొడిని తేనె, పాలతే కలిపి తీసుకోవచ్చు.



గుగ్గిలం.. గుగ్గుల్ అనేది ముకుల్ మిర్రర్ చెట్టు నుంచి వచ్చే.. జగురు పదార్థం. దీనిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటా యి. ఇది కొలెస్ట్రాల్ కరిగిం చడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఉదయాన్నే గోరువెచ్చని నీటితో పావు స్పూన్ గుగ్గిలం వేసుకుని తాగితే మేలు జరుగుతుంది.

శిలాజిత్.. షిలాజిత్ అనేది హిమాలయ పర్వతాలలో కనిపించే ఒక జిగట రెసిన్. దీనిలో మినరల్స్, ఫుల్విక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, దీర్ఘాయువును ప్రోత్సహిస్తుందని నమ్ముతారు. శిలాజిత్ నీటిలో వేసుకుని తాగొచ్చు.

బ్రహ్మి.. బ్రహ్మి.. అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరును ప్రోత్సహిస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. తద్వారా దీర్ఘాయువును ప్రసాదిస్తుంది. గోరువెచ్చని నీటిలో బ్రాహ్మి ఆకుల కషాయాలను తయారు చేసి ఉదయం పూట త్రాగాలి. తులసి..



తులసి ఆకుల్ని నోట్లో వేసుకొని నమలటం వల్ల జలుబు, ఫ్లూలు దరిచేరవు. ఇవి శరీరంలో చక్కెర స్థాయిల్ని తగ్గించగలవు. తులసి ఆకులు తరచు తీసుకుంటే.. హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. తులసి ఆకులకు శరీరంలో కొవ్వు పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంది. తరచూ ఈ ఆకుల్ని మజ్జిగలో కలిపి తాగుతుంటే.. బరువు తగ్గుతారు.



తిప్పతీగ.. తిప్పతీగను.. గిలోయ్ అనీ అంటారు. అంటే- వృద్ధాప్యాన్ని నిరోధించే అమృతం అని అర్థమట. ఈ మొక్క కాండంలోని ఫైటోకెమికల్స్ ఇన్‌ఫ్లమేషన్‌ను అడ్డుకుంటాయనీ తద్వారా కీళ్లవాపుల్ని నివారిస్తాయనీ అధ్యయనాలు పేర్కొన్నాయి. గోరువెచ్చని పాలల్లో పావు లేదా అరటీస్పూను తిప్పతీగ పొడి వేసుకుని తాగితే కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని మలినాలను తొలగించి మూత్రపిండాలు పాడవకుండా చేస్తాయి.







# చుండ్రు సమస్య దూరం అవుతుంది..!

శీతాకాలం చుండ్రు సమస్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా శీతాకాలంలో జుట్టు విషయంలో ఎక్కువగా వేధించే సమస్య చుండ్రు. శీతాకాలం చలిగాలుల కారణంగా.. చర్మం మాదిరిగానే కుదుళ్ల భాగం కూడా పొడిగా తయారవుతుంది. దీంతో చుండ్రు సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. దీని కారణంగా జుట్టు రాలిపోవడం మాత్రమే కాదు తలలో దురద, ముఖంపై చిన్న చిన్న మొటిమలు కూడా వస్తుంటాయి. చలికాలం వేధించే.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని హెయిర్ ప్యాక్స్ సహాయపడతాయి.



మెంతి, మందారం ప్యాక్.. చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని తగ్గించడానికి మెంతులు ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. మెంతులలోని బయోటిన్, విటమిన్ ఎ, బి, సిలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. అలానే, మందారంలోని యాస్ట్రిజెంట్ లక్షణాలు జిడ్డు తత్వాన్ని, దురదను తగ్గించి చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి. ఇందుకోసం మెంతి గింజల్ని రాత్రంతా నానబెట్టి మర్నాడు గుప్పెడు మందారాకులు చేర్చి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి కురుల చివర్ల వరకు రాసి ఆరాక గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుంద్ర సమస్య దూరం అవుతుంది.

పెరుగు - కలబంద.. కప్పు కలబంద గుజ్జులో రెండు చెంచాల పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు రాయాలి. ఇలా అరగంట ఉంచి తలస్నానం చేయండి. పెరుగులో ఉండే లాక్టిక్‌యాసిడ్, ప్రోబయాటిక్స్ కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కలబందలో హీలింగ్ ప్రాపర్టీస్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబియల్ గుణాలు.. చుండ్రు సమస్యకు చెక్ పెడతాయి.

పెరుగు, నిమ్మరసం.. చుండ్రు సమస్యకు చెక్ పెట్టడానికి.. పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.



గుడ్డులోని తెల్లసొన జుట్టుకు పోషణ అందిస్తుంది. ఇది చుండ్రు సమస్యకు చెక్ పెడుతుంది. మూడు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె, రెండు టేబుల్‌స్పూన్ల బాగా బీట్ చేసిన గుడ్డు తెల్లసొన.. ఈ మూడింటినీ ఒక బౌల్‌లో తీసుకొని కొద్దికొద్దిగా నీళ్లు కలుపుతూ మృదువైన పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 45 నిమిషాల పాటు ఉంచుకోవాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే క్రమంగా చుండ్రు సమస్య దూరం అవుతుంది.

# మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..!

పంపర పనస.. బత్తాయిలకు అన్నయ్యాల్లా ఉంటాయ్. ఈ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండు తింటే.. మీ గుండె, లివర్ ఆరోగ్యంగా ఉంటాయ్..! పంపర పనస.. చూడటానికి బత్తాయి, నారింజకాయల్లా ఉంటుంది. కానీ దీని సైజ్ వాటితో పోలిస్తే పెద్దగా ఉంటుంది. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండ్లు ఎక్కువగా లభిస్తాయి, అదీ సీతాకాలంలో ఇవి విరివిగా కనిపిస్తాయి. పంపర పనసలో దానిమ్మ గింజల రంగు, తెల్లని తొనలు కూడా ఉంటాయి. దీని ముత్యాలు.. తీయగా, పుల్లగా ఉండి టేస్ట్‌గా ఉంటాయి. ఈ పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో విటమిన్6, విటమిన్, విటమిన్, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాల పోషకాలు మెండుగా ఉంటాయి. వ్యవస్థాపకురాలు ఎండోలిస్టిక్ న్యూట్రిషనిస్ట్ ప్రియాంషీ భట్నాగర్ పంపర పనస ఆరోగ్య ప్రయోజనాల గురించి మనకు వివరించారు.










విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది.. పంపర పనసలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఒక పండు పంపర పనసలో రోజవారీ మనకు అవసరమైన విటమిన్ సి ఉంటుంది. గాయాలు త్వరగా మానడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి, విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవడానికి విటమిన్ సి ఉపయోగపడుతుంది. కణాంతరాల్లో కొల్లాజెన్ ఏర్పడటానికి దోహదపడుతుంది. దంతాలలో డెంటిన్ అనే పదార్థం ఏర్పడటానికి సహాయపడుతుంది. విటమిన్ సి మానసిక స్థితినీ మెరుగు పరుస్తుంది. హుషారు, ఉత్సాహాన్ని కలిగిస్తుంది. విటమిన్ సి మెదడులో నాడీసమాచార వాహికల ఉత్పత్తికి తోడ్పడుతుంది.?%ఎఎజూశ్రీష్ట్రఎతీశీఱఎఱంఎ ంఎఎజూ-ౕశీఎం%: పెద్దవారికి థైరాయిడ్ ఉంటే.. ఈ లక్షణాలు కనిపిస్తాయ్..!


గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. పంపర పనసలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం రక్తపోటును కంట్రోల్ ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరుస్తుంది, గుండె సమస్యల ముప్పును తగ్గిస్తుంది. పొటాషియం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గుతారు.. పంపర పనసలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నియంత్రిస్తుంది. పంపర పనస బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కూడా కంట్రోల్‌లో ఉంచుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది.. పంపర పనసలో.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఫైబర్ పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహిస్తుంది.

లివర్ ఆరోగ్యానికి మంచిది.. పంపర పనస పండులో.. విటమిన్‌సి, నరింగెనిన్, నారింగిన్, లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు... లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇవి లివర్‌ని డీటాక్స్ చేయడానికి, శరీరం నుంచి వ్యర్థాలు, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. పంపర పనసలో సమృద్ధిగా ఉండే.. విటమిన్ సి గాయాలు మానడానికి తోడ్పడుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. అదనంగా, ఈ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఇన్ఫెక్షన్లను నివారించడానికి తోడ్పడతాయి.





# హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా

ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళు_తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్థమవుతుంది.

# పులిని వేటాడే బెబ్బులి




పవన్ ఫ్యాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే.









# ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

## 'తేరే ఇష్క్ మే గురించి కృతి సనన్

కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు

# రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం



బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర‘ అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# విడుదలవుతున్న తమ్ముడు

తమ్ముడు ప్రమోషన్లకు దూరంగా నితిన్ రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు . సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు. దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,